# Sakshi

## బీసీ జాబ్‌మేళా వెబ్‌సైట్ ప్రారంభం

**విజయవాడ:** బీసీ విద్యార్థుల జాబ్ మేళా వెబ్‌సైట్‌ను గురువారం విజయవాడలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ జాబ్‌మేళా-2016 వెబ్‌సైట్‌ను బీసీల భాగస్వామ్యంతో ప్రారంభించామన్నారు. కంపెనీలు తమ చిరునామాలను, తమకు కావాల్సిన మానవ వనరుల వివరాలను ఈ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఏయే కంపెనీల్లో తమకు అవకాశాలు ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్స్ కూడా మంత్రి విడుదల చేశారు. విద్యార్థులు తమ వివరాలు, కంపెనీల ఎంపికను వచ్చే నెల 15 వరకు నమోదు చేసుకోవాలన్నారు. 13 కంపెనీల్లో 1048 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. వచ్చే నెల 15న రాజమండ్రిలో జాబ్ మేళా నిర్వహించి, నమోదు చేసుకున్న విద్యార్థుల వివరాలు వివిధ కంపెనీలకు ఇస్తామన్నారు. నేటి నుంచి www.bcwelfare.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.